మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
గురువారం | 31 | ఆగస్టు | 2023 | పేజీలు : 8

# నగరాభివృద్ధికి పుష్కలంగా నిధులు

## రానున్న ఎన్నికల్లో గులాబీ జెండాకే పట్టం కట్టాలి

## పాతబజార్ శివాలయం-కాపువాడ లింకు రోడ్డు పనులను పరిశీలించిన మంత్రి గంగుల



కరీంనగర్ బ్యూరో,ఆగస్టు30( మనంన్యూస్): కరీంనగర్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అత్యధికంగా నిధులు కేటాయిస్తుందని నగరంలోని లింక్ రోడ్లన్ని పూర్తి చేసుకున్నామని మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. బుధవారం నగరంలోని పాత బజార్ శివాలయం – కాపు వాడ లింక్ రోడ్డు పనులను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలసి బిసి సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూదశాబ్ద కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కరీంనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మళ్లీ గెలిచి అభివృద్ధిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఇప్పటికే రూ.2,500 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

రానున్న రోజుల్లో అభివృద్ధి చేసే పార్టీకే పట్టం కట్టాలని అన్నారు.కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా నగరాన్ని రాష్ట్రంలోనే రెండో నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. .ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు నేతి కుంట యాదయ్య ,కోలమాలతి సంపత్ రెడ్డి, మున్సిపల్ డిఈలు మసూద్ నాగమల్లేశ్వరరావు ఏఈ వాణి తదితరులు ఉన్నారు.

# వ్యాపారాన్ని విస్తరింపజేసే ఆలోచనలు పెరగాలి




## జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు30 (మనంన్యూస్): స్వయం సహాయక సంఘాల మహిళలు నూతన వ్యాపారాలను ప్రారంభించడం మాత్రమే కాకుండా ఆ వ్యాపారాలను విస్తరింపజేసే ఆలోచనలు కూడా పెరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి తెలిపారు. బుధవారంకరీంనగర్ లోని స్వశక్తి కళాశాలలో డిఆర్డిఏ అద్వర్యంలో సెర్ప్ సంఘాలు వి హబ్ సహకారంతో కొత్త సంస్థల ఏర్పాటు చేసేలా ఎపియం, సిసి లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఒకే విధమైన వ్యాపారాన్ని వివిధ ప్రదేశాలలో నిర్వహించే స్వయం సహాయక సంఘాలను ఏకం చేసి మరో పెద్ద యూనిట్ గా మార్చి కరీంనగర్ బ్రాండ్ గా గుర్తింపును తీసుకురావాలని అన్నారు. ఒక చోట చిన్నగా వ్యాపారాన్ని ప్రారంబించి ప్రజలను ఆకట్టుకునేలా వ్యాపారాలను విస్తరింపజేస్తున్న కెఎఫ్ సి చికెన్, రిలయన్స్ మొబైల్ లను ఉదాహరణగా చూపిస్తు ఆ విధంగా ప్రజలను ఆకర్షిస్తూ ప్రస్తుత మార్కెట్ కు అనుగుణంగా వ్యాపారాలు, ఉత్పత్తులను కరీంనగర్ జిల్లాలో జరిపేలా ఆలోచనలు పెరగాలన్నారు. పెట్టుబడి వ్యయం తగ్గి ఉత్పాదకతను పెంచడం ద్వారా లాభం చేకూరే ఎకనామిక్ స్కేల్ ను అనుసరించాలని, వ్యాపారాన్ని కేవలం డబ్బు ప్రామాణికంగానే కాకుండా కొనుగోలు దారులకు ఖచ్చితమైన ఉత్పాదనలు అందించేలా ఉండాలన్నారు. దినదినాభివృద్ధి జరిగి ఉత్పత్తి దారుల నుండి సరుకులను అందించే దిగుమతి దారులుగా కూడా ఎదిగి పెద్ద యూనిట్ గా విస్తరింపజేసేలా చర్యలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలత, ఎల్డియం ఆంజనేయులు, వి హబ్ ప్రతినిధులు, ఎపియం లు, సిసి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కేసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

## సమైక్య పాలనలో పడ్డ గోసలు ఇప్పుడు లేవు

## మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



వేల్పూర్ ఆగస్టు 30 (మనం న్యూస్): కేసీఆర్ జనరంజక పాలన,సంక్షేమ కార్యక్రమాలు,బాల్కొండ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై మోర్తాడ్ మండలం కేంద్రం ,సుంకేట్,షెట్పల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు వేల్పూర్ మండలం పోచంపల్లి, జానకం పెట్,అక్లూర్ కాంగ్రెస్,బిజెపి ల నుండి మరియు కమ్మర్పల్లి వడ్డెర సంఘం సభ్యులు సుమారు 1000 మంది బుదవారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మీ రాకతో తనకు మరింత బలాన్ని పెంచారని వారికి హృదయ పూర్వక స్వాగతం పలికారు. అభివృద్ధి వైపే ఉంటామని రావడం మంచి మార్పుకు నాంది అని అన్నారు. ఎలక్షన్లు రాగానే కొంత మంది ఊర్ల మీద వచ్చి పడి అమలుకు సాధ్యం కానీ హామీలు ఇస్తారని,ఓట్లు డబ్బులో వేసుకున్నాక మొహం చాటేస్తున్నారని అన్నారు. కేసిఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని,సమైక్య పాలనలో పడ్డ గోసలు ఇప్పుడు లేవని తేల్చి చెప్పారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే 1000 కోట్లు ఆర్ అండ్ బి రోడ్లు,100 కోట్ల సి.సి రోడ్లు,100 కోట్లు కుల సంఘ భవనాలు,150 కోట్లతో చెక్ డ్యాం లు నిర్మించామని వెల్లడించారు.రానున్న రోజుల్లో బాల్కొండ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్,బీజేపీ అసత్యాలు నమ్మొద్దనిమోసపోతే గోసపడతామని అన్నారు. కేసిఆర్ వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి పై ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో చర్చ జరగాలని కోరారు. కేసిఆర్ సర్కార్ సంక్షేక కార్యక్రమాలు ప్రతి గడపకు వివరిస్తూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా మండల పార్టీ నాయకులు,ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# జాన్సన్,కోరాపాఠశాలలో ఘనంగా రాఖీ పండుగ

కరీంనగర్ ,ఆగస్టు30 (మనంన్యూస్):జాన్సన్ ,కోరా పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థులందరూ కూడా ఆనంద ఉత్సాహాలతో బుధవారం కనుల విందుగా 'రాఖీ పండుగను 'జరుపుకున్నారు. పాఠశాల డైరెక్టర్స్ అయిన మైపాల్ , వర ప్రసాద్, హరికృష్ణ , రామ్ రెడ్డి , సంతోష్ రెడ్డి ప్రధాన ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ బృందం కూడా పండుగ సందడిలో పాలుపంచుకున్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్స్ మాట్లాడుతూ రాఖీ అనేది అన్నా చెల్లెల అనుబంధం అని వివరించారు.



## మృతుని కుటుంబానికి
# ఆర్థిక సాయం అందజేత



హుజురాబాద్ రూరల్,ఆగస్టు30 (మనంన్యూస్): హుజురాబాద్ పట్ట ణంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వీరగొని శ్రవణ్ గౌడ్ కుటుంబానికి వొడితల ప్రణవ్ అన్న బీఆర్ఎస్ యూత్ నాయకుల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 15వేలరూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు రాకేష్ కుమార్,టేకుల శ్రవణ్,మధుకర్ రెడ్డి,బండ నవీన్, దేవేందర్ రెడ్డి,వెంకటేష్,అవినాష్,భారత్,మనిదీప్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

## జర్నలిస్టులకు, న్యాయవాదులకు
# ఇళ్ల స్థలాలు కేటాయించండి
### ప్రజామిత్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్

కరీంనగర్ కలెక్టరేట్,ఆగస్టు 30( మనంన్యూస్): జర్నలిస్టులకు, న్యాయ వాదులకు కరీంనగర్ లో ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నా రు బుధవారం స్థానిక ప్రెస్ భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. బొమ్మకల్ గ్రామంలో న్యాయవాదులకు సర్వేనెంబర్95 ,96, లో 1981 సంవత్సరంలో పది ఎకరాల స్థలానికి ప్రభుత్వం చెప్పిన రేటు చెల్లించడం జరిగిందన్నారు. ఆది చెరువు శిఖమని చెప్పి అది అక్కడే ఆగిపోయింది అన్నారు.2022 ఆగస్టులో కరీంనగర్ కలెక్టరేట్లో మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ వినోద్ కుమార్ లు అప్పటి కలెక్టర్ కర్ణన్ ల ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తామని చెప్పి ఇంత వరకు చేయలేదన్నారు. వెంటనే కేటాయించాలన్నారు.2005 సంవత్సరంలో 77 మంది జర్నలిస్టులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించారన్నారు. అయితే ప్రస్తుతం 2023 జూన్ లో సీనియారిటీ ఆధారంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న మంత్రి ఎందుకివ్వలేదని ఆయన ప్రశ్నించారు. వెంటనే న్యాయవాదులకు, జర్నలిస్టులకు ఇళ్ల ఇవ్వాలని మంత్రి గంగుల కమలాకర్ ను కోరారు. కరీంనగర్ లో వేల కోట్ల రూపాయలు అభివృద్ధి పేరుతో దుబారా జరుగుతుందన్నారు. కరీంనగర్ లో ఐటి టవర్ కట్టారు కానీ అందులో ఉద్యోగాలు లేవన్నారు. కరీంనగర్లో అవినీతి అక్రమాలు జరుగుతున్న ప్రతిపక్ష పార్టీలు ఎందుకు నోరు విప్పడం లేదన్నారు. ఈ మీడియా సమావేశంలో చంద్రయ్య, రామ్ రెడ్డి రామ్మూర్తి, శేకిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు
## పంపిణీ చేసిన జిల్లా గ్రంథాలయ డైరెక్టర్



రామగిరి,ఆగస్టు 30 మనం న్యూస్ : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో పన్నూరు గ్రామానికి చెందిన ఇజ్జగిరి సమ్మక్క కి,ఇజ్జగిరి సరోజన కి,ఇజ్జగిరి శ్రీవాణిలకు పెద్దపల్లి జిల్లా గ్రంథాలయాల డైరెక్టర్ ఇజ్జగిరి రాజు లడ్డు చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు తీసుకున్నవారు. ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్కి,ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారయ్య,వెంకటేష్ పాల్గొన్నారు.

# కళాకారులకు రసమయి బాలకిషన్ చేయూత
### రసమయికి కృతజ్ఞతలు తెలిపిన కళాకారులు

రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 30, (మనం న్యూస్)సాంస్కృతిక సారథి కళాకా రులకు ముప్పై శాతం పిఆర్సి పెంచడంపై కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారథి రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకా రులు ఎడమల శ్రీధర్ రెడ్డి, ఆకునూరు దేవయ్య, శ్రీరాముల రామచంద్రములు మానకొండూరు శాసనసభ్యులు సాంస్కృతిక సారి చైర్మన్ రసమయి బాలకిషన్ ను కలిసి పూల బొకే ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేకమంది కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, బాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ లు చేయూతగా నిలబడడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ఇచ్చి జీవితాలను నిలబెట్టిందని అన్నారు. ఇప్పుడు కళాకారుల ఆర్థిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని 30 శాతం పిఆర్సి ని పెంచడం ఆనందంగా ఉందని అన్నారు. ఆర్థికంగా కళాకారులకు వెసులుబాటు కల్పించి ప్రభుత్వ నిర్ణయం కళాకారులకు ఎంతో సంతోషాన్ని అందించిందని అన్నారు.




కళాకారుల పిఆర్సి పెరగడానికి దోహదం చేసిన సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ కు ఎల్లావేళలా రుణపడి ఉంటామని తెలిపారు.

## ఏఎల్‌పి గనిని సందర్శించిన సివిల్ జీఎం



రామగిరి,ఆగస్టు 30 మనం న్యూస్ : సింగరేని సంస్థలో నూతనంగా సివిల్ జనరల్ మేనేజర్గా పదవి బాధ్యతలను స్వీకరించిన టి.సూర్యనా రాయణ బుధవారం ఏఎల్ పి గనిని మోదటిసారి సందర్శించారు. వారని ఏపిఏ జిఎం కె.వెంకటేశ్వర్లు,ప్రాజెక్టు అధికారి కె.నాగేశ్వర్ రావులతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జీఎం ఏపిఏ కె.వెంకటేశ్వర్లుతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి,ఏఎల్‌పి గనిలో నడుస్తున్న పనులు, నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి తీసుకోవలసిన చర్యలు, అందుకు కావలసిన సివిల్ విభాము పనులను త్వరితగతిన పూర్తి చేసి,నిర్ధేశించిన లక్ష్యాలను సాధించుకోవడానికి తగిన చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సివిల్ డిజిఎంలు సూర్యనారా యణ, రాజేంద్ర కుమార్,ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం.సివిల్ డిజిఎం పద్మ రాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వారంలో సివిల్స్ రైట్స్‌డే దినోత్సవ వేడుకలు



ముత్తారం,ఆగస్టు 30 మనం న్యూస్ : ముత్తారం మండలం సర్వారం గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవ వేడుకలను రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీకాలనీలో ఆర్ఐ శ్రీధర్,పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమం అవశ్యకతను వివరించారు. పౌరులందరూ సమానమని తారతమ్య భేదాలు చేపవద్దని అన్నారు. అంటరానితనం నేరమన్నారు. కులం పేరుతో దూషించినట్లయితే చట్టరీత్యా కేసులు నమోదువుతాయని అన్నారు. కులం పేరుతో దూరంగా ఉంచడం దేవాలయాల్లో ప్రవేశాన్ని నిసేధించడం నేరమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఎర్రం శారధ సదానం దం,హెడ్ కానిస్టేబుల్ మధునయ్య,విజయ్‌కుమార్,పంచాయతీ కార్యదర్శి రామచంద్రన్,మదన్,వార్డు సభ్యులు ఎస్సీకాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అభివద్ధి సమస్యల పరిష్కారానికి
# సిఎం కెసిఆర్‌కు వినతి



వేములవాడ టౌన్,ఆగస్ట్ 30, (మనం న్యూస్): వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీఎం కేసీఆర్ కు ఎమ్మెల్యే రమేష్ బాబు విన్నవించారు. బుధవారం సీఎం కేసీఆర్ ని కలిసిన సందర్భంలో సమస్యలను ఎమ్మె ల్యే రమేష్ బాబు వివరించారు. ఇందులో ప్రధానంగా సాగునీటి రంగంలో 704 కోట్లతో కలికోట సూరమ్మ చెరువు ఎత్తిపోతల పథకం, మధ్య మానేరు ముంపు గ్రామాల పెండింగ్ 40 కోట్ల నిధులు విడుదల, ఎల్లంపల్లి పెండింగ్ 42 కోట్లు, చేపట్టవలసిన పనులకు మరో 42 కోట్ల నిధులపై సీఎం కేసీఆర్ తో చర్చించారు. రోడ్లు బ్రిడ్జీలకు సంబంధించి ప్రధానంగా కొనరావుపేట మండలంలో మూడు, వేములవాడలో ఒకటి, అదే విధంగా అన్ని మండలాల్లో కీలకమైన ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్లకు 140 కోట్లు, రుద్రంగి, భీమారంలలో 30 పడకల ఆసుపత్రిల నిర్మాణాలపై సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు.వేములవాడ దేవస్థానం, పట్టణ సమగ్రాభివృద్ధికి బడ్జెట్లో కేటాయించిన 100 కోట్లు (రోడ్డు వైడినింగ్, నూతన బస్టాండ్, డ్రైనేజీ) విడుదల చేయాలని విన్నవించారు. పరిపాలన సౌలభ్యం కోసం కోనరావుపేట, కథలాపూర్, మన్నెగూడెం మండలాల ప్రజా కోరికను తీర్చాలని కోరారు. దీనికి సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి, తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే రమేష్ బాబు పేర్కొన్నారు.

## 50 కేజీల బియ్యం అందజేత



శంకరపట్నం ఆగస్టు30( మనం న్యూస్)మానకొండూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సృజన వివాహం సాయి తేజ తో శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్స గిరింద్ర స్వామి గుడి లో బుధవారం వివాహం జరగనుండగా బిజెపి మానకొండూరు నియోజకవర్గం ఇన్చార్జి గడ్డం నాగరాజు స్వయంగా ఇంటి వద్దకు వెళ్లి 50 కేజీల బియ్యం, చీర అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సోన్నాకుల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రమేష్ పటేల్ యువ మోర్చా మండల అధ్యక్షులు బాసబోయిన ప్రదీప్ యాదవ్, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సురేష్ కొండ్ర, బూత్ అధ్యక్షులు నందగిరి బలరాం, వరప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్లో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం



కరీంనగర్ బ్యూరో ,ఆగస్టు 30( మనం న్యూస్): కాంగ్రెస్ కండువా కప్పుకుని మొదటి సారి కరీంనగర్ కు వచ్చిన కాంగ్రెస్ నేత, మైత్రి గ్రూప్ ఛైర్మన్ కొత్త జయపాల్ రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అల్గునూర్ చౌరస్తా నుండి పద్మనగర్ వరకు వేలాది వాహనాలతో భారీ ర్యాలీ చేపట్టారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగాప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు కొత్త జయపాల్ రెడ్డి. ఆయా ముఖ్య కూడళ్లలో మహనీయుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.మంచిర్యాల చౌరస్తాలో ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడా జరుగలేదని కరీంనగర్లోఒక్క వర్షానికే కేబుల్ బ్రిడ్జి కుంగి పగుళ్లు చూపిందని ఉదహరించారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కృతజ్ఞతగా ప్రజలు అధికారాన్ని ఇస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లోచేరానని తన వెన్నంటే ఉంటూ అన్ని విధాలుగా సహకరిస్తున్న మిత్ర మండలి సభ్యులు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, కరీంనగర్ నియోజక వర్గంలోనూ కాంగ్రెస్ జెండా ఎగురుతుందన్న ధీమా వ్యక్తం చేశారు.అల్గునూర్ చౌరస్తా నుండి వేలాది మందిగా తరలి వచ్చిన అభిమానులతో ప్రారంభమైన

### అడుగ డుగునా జన నీరాజనం

### నగరంలో భారీ ర్యాలీ

### తొలిసారి కరీంనగర్ వచ్చిన కొత్త జయపాల్ రెడ్డి

భారీ బైక్ ర్యాలీ ప్రధాన రహదారి, ముఖ్య కూడళ్ల గుండా కొనసాగింది. కోతిరాంపూర్లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కొత్త జయపాల్ రెడ్డి. అక్కడి నుండి కమాన్ చౌరస్తా వరకు చేరుకోగానే మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. తెలంగాణ చౌరస్తాలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ , కోర్టు చౌరస్తాలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ర్యాలీగా కరీంనగర్ డీసీసీ ఆఫీసుకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొత్త జయపాల్ రెడ్డి అభిమానులు, అనుచరులు, జయపాలన్న మిత్ర మండలి సభ్యులు, పలువురు సర్పంచ్లు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### ఆర్డీవో మహేశ్వర్



కొత్తపల్లి ఆగస్టు 30 (మనం న్యూస్): మహిళలు అన్నిరంగాల్లో రాణించి సత్తా చాటాలని కరీంనగర్ ఆర్డీవో కె.మహేశ్వర్ అన్నారు.కరీంనగర్ లయోల కళాశాల ప్రాంగణంలో పాతిమా అడోరేషన్ సొసైటి అధ్వర్యంలో శిక్షణ పొందిన యువతులకు, మహిళలకు148మందికి సర్టిఫికేట్,100 కుట్టు మిషన్లు మరియు 5 బ్యూటీషన్ కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీల పాత్ర చాలా కీలకమని పేర్కొన్నారు. ఇల్లాలు చదువు ఇంటికి తెలుగని అందరూ విద్యను అభ్యసించి కుటుంబాలకు చేదోడు, వాదోడుగా నిలువాలని ఆకాంక్షించారు. ఎంచుకున్న రంగం ఏదైనా అందులో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాల్లో సత్తాచాటాలన్నారు.వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ ప్రీతా మాట్లాడుతూ మహిళాలు స్వతహాగా ఎదుగుదలను ప్రోత్సహించడం తమ సంస్థ ఉధ్యేశ్యం అన్నారు.ప్రస్తుతం తమ సంస్థ ద్వారా కంప్యూటర్ శిక్షణ, బ్యూటీషన్,టైలరింగ్ తదితర శిక్షణా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.నేర్చుకున్న నైపుణ్యంతో సమాజంలో మీకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందాలని సూచించారు.సమాజంలో విద్య అతి ముఖ్యమైందని వీలైతే ఉన్నత విద్య పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లయోల కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ అలెక్స్, సెయింట్ అల్ఫోన్స్ ప్రిన్సిపాల్ ఫాదర్ సంతోష్,మదర్ అనీస్, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సిస్టర్ దీప్తి, సిస్టర్ టేస్సీ సిస్టర్ అరుణ, సంస్థ ప్రతనిధులు మర్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రూప, స్రవంతి, రమేష్,మౌనిక,పద్మ, సరిత, విజయ, జమున.300 మంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఎ అసోసియేషన్కు భూమి పూజ

### పాల్గొన్న ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

కోరుట్ల ఆగస్టు 30 (మనం న్యూస్): పట్టణంలోని వెటర్నరీ కాలేజ్ ఎదురుగా ఐఎంఎ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యాసాగర్ ఎం.ఎ. కార్యక్రమంలోఎమ్మెల్యే కల్వకుంట్లవిద్యాసాగర్ రావు, పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఐఎంఎ అసోసియేషన్కు అన్ని విధాలుగా తన సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. అనంతరం ఐఎంఎ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావును ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ మెంబర్ డాక్టర్ అనూప్ రావు, కోరుట్ల ఐ. ఎం.ఎ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేష్ రేగొండ, జనరల్ సెక్రెటరీ డాక్టర్ జగదీష్,కోశాధికారి డాక్టర్ అన్వేష్, ఐ.ఎం.ఎ స్టేట్ ప్రెసిడెంట్ బి న్ రావు, డి ఎం హెచ్ ఓ.పుప్పల శ్రీధర్, డాక్టర్ సంజయ్ కుమార్ సీనియర్ వైద్యులు, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ దిలీప్ రావు, డాక్టర్ మహాదేవ్, అశోక్ బాబు, శంకర్ రమేష్, మనోజ్,నరేష్,రాజేశ్రంగనాథ్, సంతోష్, మహిళా వైద్యులు, డాక్టర్ ప్రియాంక రేగొండ, డాక్టర్ స్వీటీ అనుప్,డాక్టర్ అనురాధ,డాక్టర్ శ్రీలత, డాక్టర్ అనురాధ జగదీశ్వర్, ప్రియాంక,శృతి,జ్యోత్స్న,గీత, విజయశ్రీ, మధు శ్రీ, దంత వైద్యులు డాక్టర్ రాజేందర్, డాక్టర్ ఆడేపు అనురాగ్,సాజిత్,శ్రీనివాస్ , పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే ,మరియు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్లు, బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ పాఠశాలలో ఘనంగా రాఖీ వేడుకలు



కొత్తపల్లి ఆగస్టు 30 (మనం న్యూస్): కరీంనగర్ శివారులోని సెయింట్ జార్జ్ పాఠశాలలో ఘనంగా రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు స్వయంగా రాఖీలు తయారుచేసి అబ్బుర పరుచారు.విద్యార్థినీ విద్యార్థులు ఒకరికొకరు రాఖీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ రాఖీలు కట్టుకున్నారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెయింట్ జార్జ్ పాఠశాల చైర్మన్ డాక్టర్ పి ఫాతిమారెడ్డి మాట్లాడుతూ రాఖీ యొక్క విశిష్టత గురించి తెలుసుకోవడం ద్వారా విద్యార్థిని విద్యార్థులలో సోదర సోదరీ భావం పెరుగుతుందని సాంప్రదాయాలు సంస్కృతి పట్ల అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భార్గవ, నిరంజన్ రెడ్డి ,అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## మాజీ సర్పంచుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

### బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ మదన్ మోహన్

జగిత్యాల, ఆగస్టు 30 (మనం న్యూస్)5 ఏళ్ళు ప్రజాసేవలో నిమగ్నమై గ్రామలాభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన మాజీ సర్పంచులకు పెన్షన్ అమలుచేయాలని జగిత్యాల నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ చిలకమర్రి మదన్ మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ల డిమాండ్లను పరిష్కరించాలని జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు జగిత్యాల జిల్లా మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు మచ్చ నారాయణ ఆధ్వర్యంలో బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టగా మదన్ మోహన్ నాయకులతో కలిసి సంఘీభావం తెలిపారు.ఈసందర్భంగా మదన్ మోహన్, మచ్చ నారాయణ లు మాట్లాడుతూ మాజీ సర్పంచులకు డబుల్ బెడ్ రూమ్ లివ్వాలని, నెల కు 10 వేల పెన్షన్, హెల్త్ కార్డులు, భూమి లేని పేద మాజీ సర్పంచులకు 2 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మాజీ సర్పంచుల సంక్షేమం కోసం100 కోట్ల నిధులు కేటాయించాలని,ప్రతి జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలన్నారు. సర్పంచులు మృతి చెందితే ప్రభుత్వమే అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపి,5 లక్షల ఆర్థిక సాయమందించాలని మదన్ మోహన్ ,నారాయణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరెవరకు దీక్షలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ దీక్షలో మాజీ సర్పంచులు ఎన్నం కిషన్ రెడ్డి, రెబ్బాస్ మల్లయ్య, సిపెల్లి లచ్చయ్య, కటకం గంగధర్, పెంచి పెద్ద మల్లయ్య, మామిడాల గంగధర్, ఉరుమడ్ల నర్సయ్య, విభూది చిన్నయ్య, గాదె శంకరయ్య, ఎం డి సలీమ్, బీజేపీ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



వేములవాడ టౌన్, ఆగస్ట్ 30, (మనం న్యూస్): వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన 100 యువకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరికయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఎర్రం రాజు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా వేములవాడ వచ్చి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అది శ్రీనివాస్ నివాసంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులకు శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి, సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషిచేయాలని సూచించారు. బీఆరెస్ ప్రభుత్వం కళ్ళబొల్లిమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి, ఏ ఒక్క హామీ నేరవేర్చలేదని తెలిపారు. పాత వ్యక్తి పని చేయలేదని, కొత్తవ్యక్తికి సమస్యలే తెలియవని అన్నారు. అవగాహన లేనివారికి అవకాశం ఎలా ఇస్తారని అన్నారు.అనంతరంనూతనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎర్రం రాజును నియమించారుఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య ఎర్రం ఆగయ్య, ప్రభాకర్ రెడ్డి,జిల్లాకిసాన్ సెక్రెటరీ ఎర్రా సత్తయ్య, జిల్లా సెక్రటరీ ప్రభాకర రెడ్డి, జిల్లా సెక్రటరీ ఆగయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు షేర్ల మల్లేశం పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, గ్రామ శాఖ అధ్యక్షులు చిట్ల మహేష్, నాయకులు నాంపల్లి రాములు దుంతుల లక్ష్మారెడ్డి తమ్మాల శేఖర్, తాండ్ర పరుశరాములు, పి చంద్రయ్య, తాండ్ర లక్ష్మణ్, కరే రాజు, బొమ్మల విజయ్, ఈర్నాల రమేష్, పత్రి రాజేష్, కర్రి దుర్గయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిట్ల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ఇసుక మాఫియా ఆట కట్టిస్తాం

### ఉద్యమ సంస్థల అండతో ఉధృత పోరాటం

### ఎన్జీటీ మరియు సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయాలి

### - మానేరు పరిరక్షణ సమితి డిమాండ్



కరీంనగర్ కలెక్టరేట్ ,ఆగస్టు30( మనం న్యూస్): ఇసుక కాంట్రాక్టర్లు తప్పుడు పద్ధతులతో హైకోర్టులో తెచ్చుకున్న అనుమతి ఉత్తర్వులను బుధవారంసు ప్రీంకోర్టులో రద్దు చేసింది. హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణలో ఇంప్లీడ్ పిటిషన్ –దాఖలు చేసి మానేరు పరిరక్షణ సమితి నాయకులు సంధి సురేందర్ రెడ్డి ఈ విజయాన్ని సాధించారు.గ్రీన్ ట్రిబ్యునల్ లో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన పిటిషన్ దారులు స్థానిక నగరం లోని ప్రెస్క్లబ్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంధి సురేందర్ రెడ్డి మరియు చిటికేసి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇసుక మాఫి యా అనేక ప్రలోభాల గురిచేస్తూ న్యాయస్థానాలలో సైతం తమ డబ్బు పలుకుబళ్ళతో కేసులను వాయిదా వేయిస్తూ మానేరు నదిలో వేలాది లారీలలో ట్రక్కులలో ఇసుకను అక్రమంగా తరలించుకొని పోతున్నదని తెలిపారు. దాంతో చెన్నైలోని జాతీయ హరిత ట్రిబ్యునల్ లో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేసి మొత్తం మూడు జిల్లాల పరిధిలో కరీంనగర్ పెద్దపల్లి భూపాలపల్లి మూడు జిల్లాల పరిధిలో ఇసుక మాఫియా కు చెక్ పెట్టామని పేర్కొన్నారు. మూడు జిల్లాల పరిధిలో విడివిడిగా దాఖలైన కేసులను ఇసుక మాఫియా సాగదీస్తున్న క్రమంలో గ్రీన్ ట్రిబ్యునల్ లో వాస్తవ పరిస్థితులను సవివరంగా బలంగా వివరించామన్నారు.ఇసుక మాఫియా తో కుమ్మక్కైన వారి వివరాలను సైతం అందజేశామని తెలిపారు. సుప్రీంకోర్టు సైతం హైకోర్టు ఉత్తర్లను రద్దు చేస్తూ ఎన్జీటీ విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో అతి త్వరలోనే ఎన్జీటీ నుండి సంచలన తీర్పు వెలువడబోతుందని ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్లో అక్రమ ఇసుక తవ్వకాలపై వెలువడిన తీర్పు తరహాలోనే తెలంగాణలో సైతం ఎన్జీటి ఇసుక మాఫియా ఆట కట్టిస్తుందని తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో అక్రమ ఇసుక త్రవ్వకాల వ్యవహారంపై అగ్గిరాజుకుందని తెలంగాణలో సైతం ఆ పరిస్థితులు పునరావృతం. కాకూడదని ముందుగా హెచ్చరిస్తున్నామని తెలిపారు.సమాచార హక్కు చట్టం ద్వారా టీఎస్ఎండిసి వెల్లడి చేసిన సమాచారం ప్రకారం ఇసుక అమ్మకాల ద్వారా కరీంనగర్లోఇసుక క్వారీల ద్వారా ప్రభుత్వానికి 2022 మార్చి నుండి 2023 జూలై వరకు 30.63 కోట్ల రూపాయల ఆదాయం లభించిందని మరియు పెద్ద పెళ్లి లోని 18 ఇసుక క్వారీల ద్వారా జూన్ 2023 వరకు 241.72. కోట్ల ఆదాయం ప్రభుత్వానికి లభించిందని తెలిపారు. ఈ లెక్కల ప్రకారం వేలాది లారీలలో అక్రమ ఇసుక రవాణా ఎలాంటి వేబిల్ చెల్లింపులు లేకుండానే జరుగుతోందని అర్థమవుతుందని తెలిపారు. ప్రభుత్వాదాయానికి గండి కొడుతూ కోట్లాది రూపాయల అక్రమ సంపాదన ఎవరి జేబులోకి వెళుతోందని వారు ప్రశ్నించారు. సీనరీ చార్జీల రూపంలో స్థానిక సంస్థలకు చార్జీలు కేటాయించాల్సి ఉండగా ఇప్పటివరకు క్వారీలు ఉన్న గ్రామపంచాయతీలకు ఒక్క పైసా చెల్లించలేదని అన్నారు.దీనిపై స్థానిక ప్రజా ప్రతినిధులు పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ మండల పరిషత్ గ్రామపంచాయతీలకు 2550 25 నిష్పత్తిలో సీనరీ చార్జీలు చెల్లించాల్సి ఉందన్నారు. మానేరు నదిలో పర్యావరణ విధ్వంసానికి పాల్పడిన వారందరికీ చట్టపరంగా శిక్షలు విధించబడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి మానేరు నదిలో డిసిల్టేషన్ పేరుతో చట్ట విరుద్ధంగా జరుగుతున్న త్రవ్వకాలు రవాణాను నిలిపివేసి రైతుల జీవితాలలో వెలుగు నింపేలా పటిష్టమైన చెక్ డ్యామ్ ల నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవుల ముత్తయ్య. రాజేశం మార్వాడి సుదర్శన్ డిఎల్ఎఫ్ స్టేట్ జనరల్ సెక్రటరీ . సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

### దామెర సత్యం,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి



కరీంనగర్ కలెక్టరేట్,ఆగస్టు30( మనం న్యూస్): విద్యాశాఖలోని సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని అప్పటివరకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యా యమైనవేనని, ముఖ్యమంత్రి కెసిఆర్ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. మెప్మా, సెర్ప్, ఆర్టీసీ, జూనియర్ లెక్చరర్స్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఏలను ఏ విధంగా రెగ్యులర్ చేశారో అదేవిధంగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు.అలాగే విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగు లకు జీవిత బీమా రూ 10 లక్షలు, ఆరోగ్య బీమా రూ 5 లక్షల సౌక ర్యం కల్పించాలన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగు లందరికీ 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూం ు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు , ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు యుఆర్ఎస్ ఉపాధ్యాయులు, వివిధ క్యాడర్లో పనిచేస్తున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో

## రాఖీ పౌర్ణమి వేడుకలు



కరీంనగర్, ఆగస్టు 30(మనం న్యూస్): అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పోతుగంటి సుజాత రెడ్డి ఆధ్వర్యంలోనగరంలోని 9వ తెలంగాణ బెటాలియన్ ఎన్సిసి కార్యాలయంలో రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుజాత రెడ్డిమాట్లాడుతూ నేను మీకు రక్ష మీరు నాకు రక్ష మనందరం దేశానికి రక్ష అంటూ దేశ రక్షణ కోసం తమ కుటుంబాలకు దూరంగా ఉంటున్న ఈ దేశ సేవకులకు రక్ష కట్టడం ఆనందంగా ఉందన్నారు . ఈ సందర్భంగా కమాండెంట్ అఫిసర్ , ఎన్సిసి ఆఫీసర్లు కార్యాలయం సిబ్బందికి రాఖీలు కట్టారు.ఈ కార్యక్రమంలోఎన్సి సి సిబ్బంది సునీత , శృతి , కోవూరు జ్యోతి , రజిత , అరుణ , స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## గట్టుపల్లిలో విద్యుత్ షాక్తో రెండు గేదలు మృతి

సుల్తానాబాద్,ఆగస్టు 30 మనం న్యూస్ : మేదకు వెళ్లి మృత్యువాత దాదాపు లక్ష రూపాయలకు పైగానే నష్టం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన గేదెలు మృతి సుల్తానాబాద్ మండలంలోని గట్టుపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో రెండు గేదలు మృత్యువాత పడి దాదాపు లక్ష రూపాయల నష్టం జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వార్తా కథనం ప్రకారం గట్టేపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ హమీద్ కు చెందిన గేదెలు ఈ నెల 25 శుక్రవారం రోజున మేతకు వెళ్లిన గేదలు మానేరు వాగు సమీపంలో ఉన్న బావి సమీపంలో విద్యుత్ వైర్లు తాకి కరెంట్ షాక్తో అక్కడికక్కడే 2 గేదెలు మృతి చెందాయి రెండు గేదెల విలువ దాదాపు ఒక లక్ష రూపాయలకు పైగానే ఉంటుందని బాధితుడు మహమ్మద్ హమీద్ తెలిపారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని మహమ్మద్ హామీద్ ఒక ప్రకటనలో అధికారులను కోరారు. కాగా మహమ్మద్ హామీద్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తోనే రెండు గేదలు మరణించాయని తెలిపారు.

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



చొప్పదండి, ఆగస్టు 30( మనంన్యూస్): చొప్పదండి మండ లంలోని కాట్నపల్లి గ్రామపంచాయతీ నందు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవంఘనంగా జరుపుకు న్నారు. ఈకార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు చిలుక రవీందర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సంధర్భంగా ఆయన మా ట్లాడుతూ సమ సమాజ స్థాపన, అట్టడుగు వర్గాల హక్కులను తెలుసుకోవడమే దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు , ఒకరినొకరు గౌరవించుకోవాలని అప్పుడే ఉన్నత సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమా నికి రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రిపాల్ సింగ్ , ఉప సర్పంచ్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,కొండగట్టు డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి , గౌరవ ఎంపీటీసీ సభ్యులు శ్రీ కట్టెకోల తార లక్ష్మణ్ , మాజీ ఎంపిటిసి సభ్యులు గ్యాజంగి రామన్న, ఎ ఎస్ఐ రాజయ్య , వార్డ్ సభ్యులు యుగేందర్ , బిఆర్ఎస్ నాయకులు కాడరి వెంకటేష్ ,అంబేద్కర్ సంఘ నాయకులు, పుర ప్రముఖులు మొదలగు వారు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

### మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి డిమాండ్



జగిత్యాల, ఆగస్టు30 (మనం న్యూస్): విద్యా శాఖలో కీలకంగా ఉంటూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతూ పదేళ్లకు పైగా పనిచేస్తున్న రాష్ట్రంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సమగ్ర శిక్ష జేఏసీ ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు మూడు రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరాహార దీక్షలు చేస్తుండగా బుధవారం శోభారాణి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ వీరికి ఉద్యోగ భద్రత కల్పించి,10 లక్షల జీవిత భీమా,5లక్షల ఆరోగ్య భీమా కల్పించాలన్నారు. మహిళ ఉద్యోగులకు వేతనంతో కుడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.వివిధ హోదాల్లో ఉన్న 21 వేల కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మీకు న్యాయం జరిగేవరకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని శోభారాణి స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బర్ల నారాయణ, అనుమల్ల శ్రీనివాస్, కుడుకల రవీందర్, రమేష్, అంజయ్య, రాజేందర్, సురేష్, రాజబాబు, శ్యామసుందర్, రవి, అశ్విని, సుజాత, రాధ, లక్ష్మి, రాజరాని, జ్యోతి, అభిరామ్, రమేష్, రామ్, ఫారూఖ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

శంకరపట్నం ఆగస్టు30( మనం న్యూస్)తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ అన్నారు.శంకరపట్నం మండల పరిధిలోని వంకాయ గూడెం పరిధిలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో వికలాంగుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రసమయి బుధవారం వికలాంగులకు పెరిగిన ప్రొసిడింగ్ కాపీలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వికలాంగుల పరిస్థితి చాలా అధ్వానంగా ఉండేదని కానీ కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందని వికలాంగులకు 4016 ల రూపాయలు పెంచిందని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుబంధు, రైతు బీమా, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, బీడీ కార్మికులకు పింఛన్, మిషన్ భగీరథ, వంటి పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 40 సంవత్సరాలలో చేయని అభివృద్ధిని తమ పార్టీ 9 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేసిందని ఆయన అన్నారు. దళితుల అభివృద్ధికి కాంగ్రెస్ మొసలి కన్నీరు కారుస్తుందని ఆయన ఎద్దేవా చేశారు.2024 లొ మూడోసారి ముచ్చటగా బిఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొడుతుందని ఆయన ధీమా వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎండి బషీరుద్దీన్, ఎంపీపీ ఉమ్మంతల సరోజన, తాసిల్దార్ అనుపమ, జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ పులికోట రమేష్, సొసైటీ చైర్మన్లు సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల ప్రజలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుపై హర్షం

వెల్గటూర్, ఆగస్టు 30(మనం న్యూస్): ఎండపల్లి మండలంలోని మారేడు పల్లి నుండి ముంజంపల్లి మీదుగా శాలపల్లి వరకు వెళ్ళే బిటి రోడ్ ను ప్రజల కోరిక మేరకు నిర్మాణానికీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక తో చొరవ తీసుకుని 75 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయగా నిధుల మంజూరు పై పాలకుర్తి ఎంపీపీ వ్యాళ్ళ అనసూర్య రాం రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ లోని మంత్రి క్యాంప్ కా ర్యాల యంలో సర్పంచులు,రైతు బంధు సమితి అధ్యక్షులు, బారాస సీనియర్ నాయకులు మంత్రి కొప్పుల ఈశ్వర్ ను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ మంత్రి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పల్లె అశోక్,గంధం లక్ష్మి నారాయణ, రైతు బంధు సమితి అధ్యక్షులు చొప్పదండి బుచ్చిలింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పందిల్ల రాజిరెడ్డి, భారాస సీనియర్ నాయకులు పానగంటి రాజమల్లు,పందిరి నారాయణ,యువ నాయకులు చొప్పదండి సురేందర్, బైరం తిరుపతి సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి,సప్ప జలెందర్,బొమ్మగాని తిరుపతి పాల్గొన్నారు.

# అక్రమ లే అవుట్‌లను సీజ్ చేయాలి

## పిర్యాదులపై అధికారుల చర్యలు శూన్యం

## కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ జె టోనీ



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 30, (మనం న్యూస్):రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం కేంద్రంలో అక్రమ లే అవుట్ లను సీజ్ చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సర్వేనెంబర్ 95 ,96 లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించి, లేఔట్ ప్లాటింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే ప్లాట్లు విక్రయిస్తుండడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ మొత్తంలో నష్టం వాటిల్లుతుందన్నారు. అక్రమ లే అవుట్లతో కాసులు దండుకుంటున్నారని, ఇట్టి విషయంపై జిల్లా అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. స్థానిక శాసనసభ్యులు, మంత్రి కేటీ రామారావు ప్రభుత్వ భూమిపై శ్రద్ధ వహించి, భూములను కాపాడాలని కోరారు. ప్రభుత్వ భూముల చుట్టూ కంచె వేయించి హద్దులు పెట్టాలని తెలిపారు. మంత్రి పర్యటన నిమిత్తం సిరిసిల్లకు వచ్చే లోపల ఇట్టి భూములపై చర్యలు తీసుకోవాలని, ఆక్రమ దారులపై చట్టపరమైన కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇట్టి విషయాన్ని కేటీఆర్ పర్యటనలో లేవదీస్తామని, పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, ప్రవీణ్,గుగ్గిళ్ల శ్రీకాంత్గ,పొన్నాల పరుశురాం,అరెపల్లి బాలు,పయ్యావుల శ్రీనివాస్,చిలుక శ్రీనివాస్,గుగ్గిళ్ల భరత్, బాను,స్వామి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# డ్రోన్ స్ప్రేయార్ తో పంట పిచికారి సులభతరం

## పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి

## రైతుకు పంట పిచికారికి డ్రోన్ స్ప్రేయార్ అందజేత

వేములవాడ టౌన్, ఆగస్ట్ 30, (మనం న్యూస్): వేములవాడ మున్సిపల్ విలీన గ్రామానికి చెందిన మిట్టపల్లి భూపెందర్ రెడ్డి రైతుకు బుధవారం వేములవాడ పాక్స్ సొసైటీ నుండి రూ.8లక్షల,90వేల డ్రోన్ స్ప్రేయార్ ను పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఏనుగు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే వ్యవసాయ వర్సిటీ నిర్వహించిన డ్రోన్ ప్రయోగాలు విజయవంతమయ్యాయని అన్నారు.ఈ నేపథ్యంలో ఈ ప్రయోగాలను మరింత విస్తరించేందుకు చర్య లు తీసుకొన్నదన్నారు. రాష్ట్రంలోని అన్ని కృషి విజ్ఞాన కేంద్రా లు, ఇతర వ్యవసాయ పరిశోధన కేంద్రాలకు డ్రోన్లను అం దుబాటులోకి తెచ్చిందని తెలిపారు. పొలానికి పురుగు మం దును పిచికారీ చేసేందుకు మాన్యువల్, డ్రోన్ స్ప్రేయర్ ద్వారా కలిగే లాభనష్టాలను రైతులకు వివరిం చారు. నిమిషా ల వ్యవధిలోనే మందును పిచికారీ చేయవచ్చన్నా రు.70 శాతం రసాయనం ఉప యోగించడం జరుగుతుందని, తక్కువ మానవశక్తి వినియోగం ఉంటుందని, పొలాలకే కాకుం డా పెద్ద పెద్ద తోటలకు కూడా డ్రోన్లతో స్ప్రే ద్వారా తక్కువ సమయంలో పిచికారీ చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్లు, రైతులు, కేడీసీసీ బ్యాంకు మేనేజర్, రైతులు, తదితరులు ఉన్నారు.

# పత్తి,మిర్చి సేద్యంపై రైతులకు అవగాహన

## - మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్



ముత్తారం,ఆగస్టు 30 మనం న్యూస్ ః ముత్తారం గ్రామంలో పత్తి,మిరప పంటలపై మండల వ్యవసాయధికారి చిందం శ్రీకాంత్ సంద ర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పత్తి,మిరప సేద్యంలో వచ్చే తెగుళ్ల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. పత్తిలో రసం పీల్చే పురుగు నివారణకు లీటరుకు థయోమిథాక్సం రెండు గ్రాములు,ఇమ్మెడక్లోప్రైడ్ రెండు ఎంఎల్ లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలి. మిరప పంటలు తెగులు(కాండం కుల్లి వడలిపోతుంది),నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ మూడు గ్రాములు లేదా రోదోమిల్ ఎంజెడ్ లీటర్ నీటితో కలిపి పిచికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కుమార్,దే వేందర్ ,శ్రీనివాస్‌రెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత




రామగిరి,ఆగస్టు 30 మనం న్యూస్ ః రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయనిధి చెక్కును అందించడం జరిగింది. ధర్మల మహేష్ కు రూ.19,500,బెజ్జల మల్లేష్ రూ.6,500 మంజూర్ అయ్యాయి. పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సహకారంతో చెక్కులను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ధర్మల రాజసంపత్,ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి,మ్యాదరవేన కుమార్,బిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్‌రావు,స్థానిక బిఆర్ఎస్ నాయకులు సందవేన కుమార్,కేశవన మల్లేష్,జక్కుల రాజయ్య,ఎలుక గట్టయ్య,బె జ్జాల మల్లేష్,బొంగురాల రవి,ముడుసు రమేష్,కేశవన శ్రీకాంత్,కేశవన ఓదెలు,ముక్కెర సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ప్రయాణికులకు ఆర్టీసీ లక్కీ డ్రా

సుల్తానాబాద్,ఆగస్టు 30 మనం న్యూస్ ః రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఈ నెల 30,31 తేదీల్లో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలకు ఆర్టీసీ బంపర్ ఆఫర్ ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా రూ.5 లక్షల 50 వేల విలువైన బహుమతులకు గాను లక్కీ డ్రా నిర్వహిస్తోంది. బస్సులో ప్రయాణించిన మహిళలు తమ బస్ టికెట్ లను టికెట్ వెనుకాల పేరు,చిరునామా,సెల్ ఫోన్ నెంబర్ రాసి బస్టాండ్ లో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్స్ లో వేయాలి. సుల్తానాబాద్ లోని బస్టాండ్‌లో ఇట్టి లక్కీ డ్రా బాక్స్‌ను బుధవారం ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుండి ప్రయానించి బస్సు స్టాండ్‌లో దిగిన మహిళలు తమ టికెట్ ల వెనుక పేరు,చిరునామా,ఫోన్ నంబర్ రాసి బాక్స్‌లలో వేశారు. మహిళా ప్రయాణికులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కరీంనగర్ ఆర్టీసీ 2వ డిపో మేనేజర్ మల్లయ్య కోరారు. ఈ కార్యక్రమంలో బస్సు స్టాండ్ కంట్రోలర్ జెపి రావు,స్టాఫ్



ఖాదర్,సంపత్,స్థానికులు దూడం ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ తరగతులకు ఆసక్తి గల మహిళల దరఖాస్తుల స్వీకరణ



రామగిరి,ఆగస్టు 31 మనం న్యూస్ : 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణి సేవా సమితి,ఆర్జీ-3,ఏపిఏ ఆధ్వర్యంలో నిర్వహించు టైలరింగ్,మగ్గం వర్క్స్,బ్యూటీషియన్,ప్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ (డిటిపి),క్లాత్/జూల్/బంజారా బ్యాగ్స్ తయారీ మొదలగు వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకోనుటకు ఆసక్తి గల సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు,పరిసర ప్రభావిత ప్రాంతాల మహిళల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆర్జీ-3 జీఎం ఎన్.సుధాకరరావు,ఏపిఏ జిఎం కే.వెంకటేశ్వర్లు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. సంబంధిత దరఖాస్తులతో పాటు విద్యార్హత సర్టిఫికెట్స్,ఇతర ధృవీకరణ పత్రాలు,ఆధార్ కార్డ్-2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేసి ఆర్జీ-3 జీఎం కార్యాలయంలోని ఏరియా పర్సనల్ విభాగము నందు తేది 10.09.23 సాయంత్రము 5 గంటల లోపు అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకై ఏరియా పర్సనల్ విభాగము నందు సంప్రదించాలని తెలియజేశారు.

## చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

### ముత్తారం ఎస్సై మధుసూధన్‌రావు



ముత్తారం,ఆగస్టు 30 మనం న్యూస్ : విద్యార్థి దశ నుంచే మహిళా చట్టాలు,సైబర్ మోసాలు,ట్రాఫిక్ రూల్స్,షీటీలపై అవగాహన పెంపొందించుకోవాలని ముత్తారం ఎస్సై మధుసూధన్‌రావు అన్నారు. మండలంలోని పోతారం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మహిళలకు రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆపద సమయంలో డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు పోలీసులకు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనాథపిల్లలకు ఆర్థిక సహాయం చేసిన నారాయణరెడ్డి



వీణవంక-ఆగష్టు 30(మనం న్యూస్) : మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గతంలో భార్య కూడా మృతిచెందగా ఇద్దరు పిల్లలు శ్రీరాముల రమ్య,రాజ్‌కుమార్‌లు అనాథలయ్యారు.బుధవారం గ్రామ మాజీ సర్పంచ్‌లు జనార్ధన్‌రెడ్డి, రాజ్‌కుమార్ లు గ్రామ వాసియైన హైదరాబాద్ లోని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ చదువు నారాయణరెడ్డికి ఈ విషయం తెలియజేయగా వెంటనే స్పందించిన ఆయన మృతుడు కుటుంబానికి తన ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేస్తూ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన తండ్రి నర్సింహారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చదువు జితేందర్, కోమల్‌రెడ్డి, శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపేదల దేవుడు ముఖ్యమంత్రి కేసీఆర్

### - సంక్షేమ పథకాలలో బిఆర్ఎస్ దేశంలోనే నెంబర్ వన్

### - 30 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టా స్థలాలు పంపిణీ

### - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



సుల్తానాబాద్,ఆగస్టు 30 మనం న్యూస్ : నిరుపేద ప్రజల దేవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో మండలంలోని నిరుపేదలు 30 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టా స్థలాల పంపిణీ,కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలు లేకుండా చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పాలన కొనసాగిస్తున్నారని రాష్ట్రంలో ప్రతి ఒక్క నిరుపేదకు డబుల్ బెడ్ రూంతో పాటు ఇంటి పటాదద్ట స్థలాలను అందిస్తున్నారని అలాగే స్థలం ఉండి గృహం నిర్మించుకోలేని వారికి గృహ లక్ష్మి పథకంలో మూడు లక్షల రూపాయలను అందించి వారి సొంత ఇంటి కలను నిజం చేస్తూ యజమానులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామంలో నిరుపేదలు ఉండకూడదని సంకల్పంతో ముఖ్యమంత్రి డబుల్ బెడ్ రూములు గృహలక్ష్మి పట్టా స్థలాలను పంపిణీ కార్యక్రమాలను చేపట్టి ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టినటు వంటి సంక్షేమ అభివృద్ధి పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతూ రాష్ట్రాన్ని దేశంలోనే గర్వించదగ్గ స్థాయికి తీసుకు వెళుతున్నారని భారత దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇదే పాలన కొనసాగించాలని సంకల్పంతో ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారని వారి ఆశయ సాధనకు అందరం సహకారం అందించాలని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంటే కొందరు కావాలని ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని 60 సంవత్సరాల కాలంలో చేయ్యని అభివృద్ధిని కేవలం 9 సంవత్సరాలలో ముఖ్యమంత్రి చేసి చూపించారని గతంలో అభివృద్ధి చేయ్యని నాయకులు ప్రస్తుతం అనేక మాయమాటలతో ప్రజల వద్దకు వస్తున్నారని వారిని నమ్మి తిరిగి గోసపడవద్దని అన్నారు. ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పాలను ముఖ్యమంత్రి చేపడుతున్నారని అధికార దాహం కోసమే ఇతర పార్టీలు అర్రులు చేస్తున్నారని వారికి ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇయ్యవద్దని తిరిగి గోసపడే రోజులను మనం చూడవద్దని అన్నారు. అనంతరం 15 మంది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 15 లక్షల ఒక వెయ్యి 7 వందల 40 రూపాయల చెక్కులను అందించారు. ఆడబిడ్డ పెళ్లికి తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొవద్దని గొప్ప లక్ష్యంతో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మిని ప్రవేశపెట్టి వారి కుటుంబంలో పెద్దన్నగా ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రిని ఆదరించి అవకాశం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి కో ఆర్డినేటర్ కాసర్ల అనంతరెడ్డి,ఎంపిపి పొన్నమనేని బాలాజీరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్‌గౌడ్,సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్‌రావు,గజవెల్లి పురుషోత్తం,వైస్ ఎంపిపి కోట స్వప్న రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్‌రావు,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య,ఆర్డిఓ మదన్ మోహన్, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి,ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు ఫకీర్‌యాదవ్, సీనియర్ నాయకులు తిప్పారపు దయాకర్,మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు,పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రెవెన్యూ సిబ్బంది లబ్దిదారులు పలువురు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్నిధి ముఖ్యమంత్రి కేసీఆర్

### సీఎం,జెడ్పీ చైర్మన్ చిత్ర పటాలకు పాలాభిషేకం




రామగిరి,ఆగస్టు 31 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం రోజున ముఖ్యమంత్రి కేసీఆర్,పెద్దపల్లి జిల్లా జడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ చిత్రపటానికి వికలాంగులు పాలాభిషేకం చేశారు. వికాలాంగుల పింఛన్ రూ.3016 గా ఉండగా ఇటీవల రూ.4016 గా ప్రకటించడంతో వికలాంగుల అందరూ కలిసి బిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్‌రావు,సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ధర్మల రాజసంపత్,ఉపసర్పంచ్ దుబ్బాక సత్యారెడ్డి ,మ్యాద రవేన కుమార్,వికలాంగులు కొత్త రాజ్‌కుమార్,మెట్టు వెంకటేశం ,కలవేన రవి,కొండపర్తి రఘురాములు,పర్శవేన శ్రీను,కండె పెద్దగట్టయ్య,కండె రమ్య,ధర్మల లక్ష్మి,కండే శ్రీకాంత్,నారెడ్ల శ్రావణ్,గాదె మొండయ్య,అడిచర్ల లస్మయ్యలు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సందవేన కుమార్,కేశవన మల్లేష్,జక్కుల రాజయ్య,ఎలుక గట్టయ్య బెజ్జాల మల్లేష్,బొంగురాల రవి,ముడుసు రమేష్,కేశవన శ్రీకాంత్ ,కేశవన ఓదెలు,ముక్కెర సతీష్,తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక మాఫీయా ఆట కట్టిస్తాం

### జాతీయ స్థాయి పర్యావరణ ఉద్యమసంస్థల అండతో ఉధృతపోరాటం చేస్తాం

వీణవంక-ఆగష్టు30(మనంన్యూస్): ఎన్జీటిలో ప్రజాప్రయోజన వాజ్యం వేసి అందరి గుట్టు రట్టు చేశామని మానేరు పరిరక్షణ సమితి నాయకులు సంధి సురేందర్‌రెడ్డి, చిటికేసి సతీష్‌కుమార్ లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇసుక కాంట్రాక్టర్లు తప్పుడు పద్ధతులతో హైకోర్టులో తెచ్చుకున్న అనుమతి ఉత్తర్వులను రద్దు చేయడం జరిగిందని,హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణలో ఇంప్లీడ్‌పిటిషన్ దాఖాలు చేసి మానేరుఇసుకమాఫీయాను అరికట్టామని అన్నారు. ఈసీ అనుమతులు లేనిదే మానేరు నదిలో ఇసుక తవ్వకాలు జరుపరాదని ఎన్జీటి గతంలో స్పష్టంగా ఆదేశించినప్పటికి తాయిలాలకు లొంగిపోయిన కొందరి సహకారం,ప్రభుత్వ అధికారుల అండతో హైకోర్టులో తాత్కాలిక అనుమతులు సంపాదించి ఇసుకాసురులు యద్ధేచ్ఛగా ఇసుక దోపిడికి పాల్పడుతున్న క్రమంలో సుప్రీంకోర్టు వారికి చెక్‌పెట్టిందని దీంతో కేసులను కొనసాగించి లబ్ధిపొందాలనుకున్న ఇసుకాసురుల కుట్రకు తెరపడిందన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరచి మానేరు నదిలో డిసిల్టేషన్ పేరుతో చట్టవిరుధంగా జరుగుతున్న తవ్వకాలు రవాణా నునిలిపివేసి రైతుల జీవితాలలో వెలుగునింపేలా పటిష్టమైన చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్వాడి సుదర్శన్,ఆవుల ముత్తయ్య, నోముల మాధవరెడ్డి, ముదిగంటి వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యుడు రాజేషం తదితరులు నాల్గొన్నారు.

మనం
నిజామాబాద్
కామారెడ్డి

# శరవేగంగా అభివృద్ధి పనులు



## మౌలిక సదుపాయాలకు పెద్ద పీట

## -అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా

నిజామాబాద్ ఆగస్టు 30( మనం న్యూస్): నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా నిజామాబాద్ నగరం పలు అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించారు.36వ డివిజన్‌లో 1 కోటి రూ.లతో నిర్మిస్తున్న రోడ్లు మరియు డ్రైనేజి పనులను ప్రారంభించారు.37వ డివిజన్ అంబేద్కర్ కాలనీ లో 1 కోటి రూ.లతో నిర్మిస్తున్న రోడ్లు మరియు డ్రైనేజి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా మాట్లాడుతూనిజామాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.మౌలిక సదుపాయాల కు పెద్ద పీట వేస్తూ ప్రతి డివిజన్ లో రోడ్లు మరియు మురుగు కాలువలు నిర్మించామనీ తెలిపారు.మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందిస్తున్నా మన్నారు.చివరి మజిలీ ఘనంగా సాగేందుకు స్మశాన వాటిక అనే భయం లేకుండా ఆధునిక సదుపాయాలతో వైకుంఠదామాలు నిర్మించామని, ప్రభుత్వ స్థలాలలో పార్కు లు నిర్మించి ప్రజలకు అందుబాటులో కి తెచ్చామన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను ఛాలెంజ్ గా తీసుకొని పూర్తి చేసామన్నారు..యువతకు ఉజ్వల భవిషత్తు అందించేందుకు ఐటి హాబ్ నిర్మించి స్థానిక యువతకు కొలువులు అందించామన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మోడల్ గా వైకుంటాదామలు,మున్సిపల్ భవనాలు ఉన్నాయన్నారు.నిజామాబాద్ అభివృద్ధినీ చూసి కితాబునిచ్చిన మంత్రి కేటీఆర్ నగరం లో ప్రతి డివిజన్ కి కోటి రూ.లు మంజూరు చేశారనీ తెలిపారు.నిజామాబాద్ నగరాన్ని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని ప్రజలందరు సహకారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,మాజీ మేయర్ ఆకుల సుజాత ,36వ కార్పొరేటర్ మాస్టర్ శంకర్ మాజీ కార్పొరేటర్ ధాత్రిక రేవతి పరమేశ్వర్, బి.ఆర్.ఎస్ నాయకులు ఆర్ ఎల్ నర్సింహ,కొవూరి జగన్,బొబ్బిలి మురళి,అనిల్ యాదవ్,37వ డివిజన్ కార్పొరేటర్ కంపల్లి ఉమ రాణి ముత్యాలు,బి.ఆర్.ఎస్ నాయకులు ప్యాట సంతోష్,గెంటాల వెంకటేష్,నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల ఆత్మ గౌరవ భవన సముదాయానికి భూమి పూజ



బోధన్ ఆగస్టు 30,(మనం న్యూస్): సంచార జాతులను గుర్తించి, వారి అభ్యున్నతికి,ఆత్మ గౌరవం కొరకు పాటు పడుతున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర ఎంబిసి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం హైదరాబాద్ లోని ఉప్పల్ లో సంచార జాతులకు కేటాయించిన స్థలంలో తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ డా వి కృష్ణ మోహన్ రావు భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎంబీసి మరియు రెడ్డికా కులస్తులు మంత్రి కెటిఅర్,ఎమ్మెల్సి కవిత, బోధన్ ఎమ్మెల్యే షకీల్ కు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సంచార జాతుల సిఇఓ అలోత్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాడ్డే రాజు,ఎంబిసి రాష్ట్ర కార్యనీర్వహక అధ్యక్షుడు అశోక్ రెడ్డి,ఎంబిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ పంతుల్ అరుణ్, ఎడపల్లీ ఎంపిటిసి సాయిరెడ్డి,యంచ సర్పంచ్ కొట్టాల ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ఎంబిసి ,రెడ్డికా కులస్తులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



నిజామాబాద్ ఆగస్టు 30,(మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కష్టపడి పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని,రాబోయే 90 రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని మానాల మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ భవన్లో మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన ప్రతి బూత్ కు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించే ప్రక్రియపై మండల కాంగ్రెస్ అధ్యక్షులు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండల అధ్యక్షులు తమ మండలంలోని ప్రతి బూత్ కు ఏజెంట్ను నియమించాలని, తద్వారా ఓటర్ జాబితాలో జరిగే అవకతవకలను నియంత్రించగలమని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ కవిత, మంత్రి ప్రశాంత్ రెడ్డి ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని భయంతో మతిస్థిమితం కోల్పోయి ఏమీ మాట్లాడలో తెలీక కాంగ్రెస్ పార్టీపై తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కవిత మరియు ప్రశాంత్ రెడ్డి అవినీతిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని,ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రెండు లక్షల రూపాయలు ఇస్తామని, పేద ప్రజల వైద్యం కొరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇస్తామని,నిరుద్యోగ యువతకు అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ఆసరా పింఛన్ 4000 రూపాయలు ఇస్తామని, 18 సంవత్సరాలు నిండి చదువుకునే ప్రతి అమ్మాయికి ఎలక్ట్రిక్ స్కూటీ అందిస్తామని మానాల మోహన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్బిన్ హందన్,రూరల్ ఇంచార్జ్ భూపతిరెడ్డి ,పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెలా నర్సారెడ్డి, బాన్సువాడ ఇంచార్జ్ కాసుల బాలరాజ్ వివిధ మండలాలకు సంబంధించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఘనంగా రక్షాబంధన్




## రాఖీలు కట్టుకున్న అర్బన్ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

నిజామాబాద్ కలెక్టరేట్ ఆగస్టు 30(మనం న్యూస్): మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించచారు .ఈ కార్యక్రమంలో బాల సదన్ పిల్లలు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కి,అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి రెవెన్యూ కి,చిత్రా మిశ్రా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ కి,ఎమ్మెల్యే భిగాల గణేష్ గుప్తా కి బేటి బచావో బేటి పడావో లోగో రాఖీలను కట్టారు.

ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సూపరింటెంట్ మరియు మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త మరియు బాల సదన్ సూపర్డెంట్ మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది బాలసదన్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడికి కన్నీటి వీడ్కోలు

### -స్వయంగా పాడే మోసిన మంత్రి వేముల



భీంగల్ ఆగస్టు 30 (మనం న్యూస్): టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు,భీంగల్ మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపిపి,సీనియర్ రాష్ట్ర నాయకులు కొండ ప్రకాష్ గౌడ్ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. బుధవారం భీంగల్ లో జరిగిన ఆయన అంత్యక్రియల్లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. స్వయంగా పాడే మోసిన అనంతరం మంత్రి వేముల ప్రకాష్ గౌడ్ పార్థివ దేహం పై గులాబీ కండువా కప్పి పూలతో ఘనమైన నివాళి అర్పించారు. ప్రకాష్ గౌడ్ అంతిమ యాత్రలో ఆయన ఇంటి దగ్గర నుండి స్మశానవాటిక వరకు సుమారు 3కి. మీ మంత్రి కాలినడకన వచ్చి ఆయనపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. నిఖ్సాన ఉద్యమ కారున్ని కోల్పోవడం తనకు వ్యక్తి గతంగా ఎంతో బాధను కలిగిస్తోందని మంత్రి కన్నీటి పర్యంతమయ్యారు.ఉద్యమ సమయం నుంచి ఆయనతో ఉన్న జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. దివంగత ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపి,మనోధైర్యం చెప్పారు.ప్రకాష్ గౌడ్ అంతిమయాత్రకు బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## తహసీల్దార్‌కు ఘన సన్మానం




వీణవంక-ఆగష్టు30(మనంన్యూస్): వీణవంక మండల తహసీల్దార్‌గా ఇటీవల నూతనంగా నియమితులైన తిరుమల్‌రావును బుధవారం జిల్లా ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్ర రాంగోపాల్‌రెడ్డి, మండల యూత్ నాయకులు చరణ్, కర్ర కొండాల్‌రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

వీణవంక-ఆగష్టు 30(మనం న్యూస్) : మండలంలోని పలు గ్రామాలలోని మధ్యాహ్నభోజన కార్మికులు తమకు బకాయి వేతనాలతో పాటుగా మెస్ చార్జీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 3నెలల నుండి వేతనాలు రాక చాలా ఇబ్బంది పడుతున్నామని, దానికి తోడుగా అప్పులు చేసి ఆహారదినుసులు తెచ్చి విద్యార్థులకు వంటచేసి పెడుతున్నామనిఅన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయి వేతనాలతో పాటు మెస్ చార్జీలు కూడా చెల్లించి తమను ఆదుకోవాలని కోరారు.

# వృధాగా పడేసిన హరితహారం మొక్కలు



ఆర్మూర్ ఆగస్టు 30 (మనం న్యూస్) వేలాది హ రితహారం మొక్కలను ఇస్టారీతిన ఆర్మూర్ రైతు బజార్ ప్రాంగణంలో పడేయడం జరిగిందని తెలిసి భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నరసింహారెడ్డి, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు ద్యాగ ఉదయ్ మాట్లాడుతూలక్షలాది రూపాయలు వెచ్చించి వర్షాకాలంలో మొక్కలు నాటాలని నాటవలసిన మొక్కలను నాటకుండా రైతు బజార్ ప్రాంగణంలో పడేయడం కమిషనర్ యొక్క అహంకార పూరితమైన నిర్లక్ష్య ధోరణికి వ్యవహరిస్తున్నారని తెలిపారు.మన్నారు. కలెక్టర్ స్పందించి వెంటనే కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.